PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 12 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 10 జనవరి 2025

## ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్




## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్




# ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



**భువనేశ్వర్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ, మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టివస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును రూపొందించారు. విదేశాల్లో ఉన్న భారతీయుల కోసం ఈ టూరిస్టు రైలు కాన్సెప్ట్‌ను డెవలప్ చేశారు. 45 ఏండ్ల నుంచి 65 ఏండ్ల మధ్య ఉన్నవారు ఈ రైలులో ప్రయాణం చేయవచ్చు. తమ చారిత్రాత్మక మూలాలను టచ్ చేసే రీతిలో ఈ రైలు రూట్‌ను క్రియేట్ చేశారు. ఢిల్లీ నుంచి బయలుదేరిన రైలు.. ఆ తర్వాత అయోధ్య చేరుకుంటుంది. అక్కడ నుంచి పాట్నా, గయా, వారణాసి, మహాబలిపురం, రామేశ్వరం, మధురై, కొచ్చి, గోవా, ఎక్తా నగర్(కేవడియా), అజ్మీర్, పుష్కర్, ఆగ్రా పట్టణాలను ఆ రైలు చుట్టువస్తుంది. ఈ రైలులో 156 మంది ప్రయాణికుల ట్రావెల్ చేసే అవకాశం ఉంటుంది. విదేశాంగ శాఖ, భారతీయ రైల్వే, ఐఆర్సీటీసీ కలిసి .. ప్రవాసీ రైలును స్టార్ట్ చేశారు. వివిధ దేశాల్లోని భారతీయ ఎంబసీల నుంచి ఈ రైలు ప్రయాణికుల కోసం దరఖాస్తు చేశారు. తక్కువ ఆదాయం ఉన్న వారికి ఈ రైలులో ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నారు. ప్రయాణికులు కేవలం 10 శాతం ఛార్జీ మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ రైలులో టూర్ చేసే వారికి 4స్టార్ హెటల్ అకామిడేషన్ ఇవ్వనున్నారు. రైలు ఆవిష్కరణ గురించి మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఓ ట్వీట్ చేశారు.



# 13 నుంచి సిఎం రేవంత్ విదేశీ పర్యటన

● అనుమతించిన ఎసిబి కోర్టు

**హైదరాబాద్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు తెలంగాణ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. జనవరి 13 నుంచి 23 వరకు విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతించింది. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తన పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కోర్టును అభ్యర్థించారు. బ్రిస్బేన్, దావోస్, ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్ పర్యటనలకు వెళ్లాల్సి ఉందని కోర్టుకు తెలిపారు. ఇందుకోసం ఆరు నెలల పాటు తన పాస్‌పోర్టు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి అభ్యర్థనను అంగీకరించిన న్యాయస్థానం.. జులై 6లోగా పాస్‌పోర్టును తిరిగి అప్పగించాలని ఆదేశించింది.

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

- ముగ్గురు నక్సల్స్ హతం



**ఛత్తీస్‌గఢ్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఛత్తీస్ గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్ చోటు చేసు కుంది. సుక్మా జిల్లాలో బీజాపూర్ సరిహద్దు వద్ద భద్రతా బలగాలు, నక్సలైట్ల కు మధ్య గురువారం ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. భద్రతా సిబ్బంది గురువారం ఉదయం సుక్మా-బీజాపూర్ సరిహద్దులోని అటవీప్రాంతంలో నక్సలైట్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో అక్కడ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఘటనలో వివరాలు 2లో

# ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

● ఫార్ములా-ఈ కారు రేసు ఒక్క రూపాయి అవినీతి జరగలేదు
● రేవంత్‌రెడ్డి హామీలపై నిరంతరం నిలదీస్తాం : కేటీఆర్



**హైదరాబాద్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారంలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. మాజీ ఏఏజీ, న్యాయవాది రామచంద్రరావుతో కలిసి కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు వెళ్లారు. అంతకుముందు నందినగర్ లోని తన నివాసంలో లీగల్ టీమ్‌తో చర్చించారు. అందేవిధంగా ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో సమావేశమయ్యారు. కాగా, కేటీఆర్ ఏసీబీ విచారణకు వెళ్తుండటంతో పార్టీ శ్రేణులు, నాయకులు పెద్ద సంఖ్యలో ఆయన నివాసానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వివరాలు 2లో

# అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

● బిల్లుకు ఆమోద ముద్ర వేసిన గవర్నర్
● సత్వరం చట్టం అమలకు చర్యలు తీసుకుంటాం
● రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి వెల్లడి



**హైదరాబాద్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'భూ భారతి-2024' చట్టానికి గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇది చట్టరూపం దాల్చింది. గవర్నర్ ఆమోదం తెలపటంతో వీలైనంత త్వరగా చట్టాన్ని అమల్లోకి తెస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. గవర్నర్ ఆమోదించిన భూ భారతి చట్టం బిల్లు కాపీని సచివాలయంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్ మంత్రి పొంగులేటికి అందజేశారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. చరిత్రాత్మక భూ భారతి చట్టాన్ని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదించడంతో వీలైనంత త్వరగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి అధికారులను వివరాలు 2లో

# మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

- కోకాపేటలోని ఆయన గృహం వద్ద భారీగా మోహరించిన పోలీసులు



**హైదరాబాద్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్బంధాలు కొనసాగిస్తున్నది. అక్రమ కేసులు, ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు విధిస్తూ ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తున్నది. ఇందులో భాగంగా సిద్దిపేట ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావును పోలీసులు గృహ నిర్బంధం చేశారు. గురువారం ఉదయంమే వివరాలు 2లో




# 'రైతు గుర్తింపు ఐడీ' తప్పనిసరి

గుర్తింపు ఐడీ పొందిన రైతుల పేర్లు మాత్రమే
పీఎం కిసాన్ సమ్మాన్ స్కీమ్‌లో నమోదు
కీలక నిర్ణయం తీసుకున్న
కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ
10 రాష్ట్రాల్లో అమలవుతున్న నూతన విధానం



- కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

2లో

# ఎందుకింత నిర్లక్ష్యం ?

- ఘటనపై ఆరా.. క్షతగాత్రులకు పరామర్శ
- బాధ్యత సక్రమంగా నెరవేర్చేరా? : చంద్రబాబు

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ముగ్గురు నక్సలైట్లు హతమయ్యారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. కాగా, మూడు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు దుశ్చర్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవాన్ల వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని మావోయిస్టులకు పేలుళ్లకు పాల్పడ్డారు. బీజాపూర్ జిల్లా భేద్రే కుట్రు రహదారిలో ఐఈడీ పేలుళ్లకు మావోయిస్టులు పాల్పడ్డారు. ఐఈడీ పేలిన సమయంలో పోలీసుల వాహనంలో 15 మంది డీఆర్‌జీ జవాన్లు ఉన్నారు. ఈ దుశ్చర్యలో 8 మంది జవాన్లతో పాటు డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి.

## మాజీ మంత్రి హరీశ్‌రావు గృహ నిర్బంధం

(మొదటి పేజీ తరువాయి)

కోకాపేటలోని ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. హరీశ్‌రావును కలవడానికి కూడా ఎవరినీ అనుమతించడం లేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఏసీబీ విచారణకు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ నేతలను పోలీసులు హౌస్ అరెస్టులు చేస్తున్నారు. కాగా, ఏసీబీ విచారణకు న్యాయవాదితో వెళ్లేందుకు హైకోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం కేటీఆర్ వెంట న్యాయవాదిని అనుమతించకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. కేటీఆర్‌ను విచారించే ఏసీబీ కార్యాలయంలో దర్యాప్తు గదికి పకనే ఉన్న గ్రంథాలయ గదిలో న్యాయవాది ఉండేందుకు అనుమతించాలని స్పష్టం చేసింది. దర్యాప్తు ప్రక్రియను ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలన్న ప్రతిపాదన పట్ల సానుకూలంగా స్పందించలేదు. గురువారం జరిగే విచారణ తీరును బట్టి అవసరమైతే పిటిషనర్ మళ్లీ కోర్టుకు రావచ్చని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 6న ఏసీబీ దర్యాప్తుకు న్యాయవాదిని వెంటబెట్టుకుని వెళ్తే పోలీసులు అనుమతించకపోవడాన్ని సవాలు చేస్తూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు అత్యవసర విచారణ జరిపింది.

## ఢిల్లీ ఎన్నికల్లో ఒక్కస్థానం నుంచే పోటీ చేస్తున్నా : కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు వేడెక్కాయి. మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో.. అధికార, విపక్ష పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ రెండు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారంటూ బీజేపీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. న్యూ ఢిల్లీతోపాటు మరో స్థానం నుంచి కేజ్రీ పోటీ చేయబోతున్నారంటూ బీజేపీ నేతలు పేర్కొంటున్నారు. ఈ ఆరోపణలపై కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. బీజేపీ నేతల ఆరోపణలను ఖండించారు. తాను కేవలం ఒక్క స్థానం నుంచే పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా, న్యూ ఢిల్లీ స్థానం నుంచి కేజ్రీ వరుసగా నాలుగోసారి పోటీకి సిద్ధమయ్యారు. ఈ స్థానం నుంచి కేజ్రీవాల్‌పై బీజేపీ తరఫున మాజీ ఎంపీ పర్వేశ్ వర్మ, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ పోటీ చేస్తున్నారు. మరోవైపు 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు 67, 62 స్థానాలతో ఆప్ క్లీన్ స్వీప్ చేసింది. హ్యాట్రిక్ విక్టరీతో మూడోసారి అధికారంలోకి రావాలని ఆ పార్టీ భావిస్తున్నది. 70 మంది సభ్యులున్న ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు.ం

## ఇస్రో స్పేడెక్స్ మిషన్‌లో ఆ ప్రక్రియ మళ్లీ వాయిదా

**న్యూఢిల్లీ,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన స్పేడెక్స్ మిషన్‌లో వ్యోమనౌకల అనుసంధాన ప్రక్రియ మళ్లీ వాయిదాపడింది. ఇస్రో ఇటీవల రీషెడ్యూల్ చేసిన ప్రణాళిక ప్రకారం.. ఈ ప్రక్రియ ఇవాళ ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ఉపగ్రహాల మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో అనుసంధాన ప్రక్రియను మరోసారి వాయిదా వేసినట్లు ఇస్రో ప్రకటించింది. ఇస్రో రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 500 నుంచి 225 మీటర్లకు తగ్గించేందుకు ఓ ప్రయోగం నిర్వహించింది. అయినా రెండు శాటిలైట్స్ మధ్య దూరం ఊహించిన దానికంటే ఎక్కువగా ఉండటంతో మరోసారి స్పేడెక్స్ డాకింగ్‌ను వాయిదా వేసింది. ఈ విషయాన్ని ఇస్రో తన సోషల్ మీడియా ప్లాట్?ఫామ్ ఎక్స్ ద్వారా వెల్లడించింది. ప్రస్తుతం రెండు ఉపగ్రహాలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. అయితే ఈ డాకింగ్?ప్రక్రియ రీషెడ్యూల్ తేదీని మాత్రం ప్రకటించలేదు. మొదట స్పేడెక్స్ మిషన్‌లో డాకింగ్ ప్రక్రియను 7న నిర్వహించేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే మిషన్‌లో కొన్ని సాంకేతిక అవరోధాలు తలెత్తడంతో జనవరి 9వ తేదీకి రీషెడ్యూల్ చేసింది. ఇవాళ కూడా డాకింగ్ సాధ్యపడకపోవడంతో మరోసారి రీషెడ్యూల్ చేయాల్సి వచ్చింది. కాగా ఇస్రో 2024 డిసెంబర్ 30న రాత్రి 10:00:15 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) ప్రయోగాన్ని చేపట్టింది.

# ఏసీబీ విచారణకు హాజరైన మాజీ మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

'తెలంగాణ బిడ్డగా, తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఒక కార్యకర్తగా, కేసీఆర్ సైనికుడిగా స్వచ్ఛమైన మనసుతో, నిర్మలమైన హృదయంతో మరోసారి చెబుతున్నా.. తెలంగాణ ప్రతిష్ట పెంచడానికి, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయం చేయడానికి, హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నిలపడానికి రాష్ట్ర మంత్రిగా ఎన్నో ప్రయత్నాలు చేశానన్నారు. అవి ఫలించి హైదరాబాద్, తెలంగాణ భారత దేశంలోనే ఒక ప్రధానమైన నగరంగా ప్రపంచ దృష్టిని ఆకర్షించే స్థాయికి తీసుకొచ్చేలా పనిచేశాం. తొమ్మిదిన్నర పదేండ్ల తమ ప్రభుత్వంలో మా బావమర్దులకు రూ.11 వందల 37 కోట్ల కాంట్రాక్టులు ఇచ్చే దౌర్భాగ్యపు పని చేయలేదని తెలిపారు. మంత్రిగా నేను మంత్రిమండలిలో కూర్చుని నా కొడుకు కంపెనీలకు కాంట్రాక్టులు ఇచుకోలేదని పేర్కొన్నారు. కాంట్రాక్టులు ఇచ్చి ప్రతిఫలంగా ల్యాండ్‌క్రూజర్ కొనుక్కోలేదు. ఆ పనులు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు చేశారన్నారు. ఆ చావు తెలివితేటలు, అవినీతి తెలివితేటలు వాళ్లకే ఉన్నాయని పేర్కొన్నారు. నేను రూ.55 లక్షతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి పోయి దొరికిపోయిన దొంగను కూడా కాదని తెలిపారు. నేను నిఖార్సయిన తెలంగాణ బిడ్డఅని తేల్చిచెప్పారు. ఏ పనిచేసినా తెలంగాణ కోసం, హైదరాబాద్ ప్రతిష్టను పెంచడానికి చేశానని తెలిపారు. అరపైసా అవినీతి చేయలేదని, చేయబోను అని అన్నారు. కొంత మంది అర్ధమై కానివాళ్లు, తెలిసీ తెలియని వాళు ,, ఏదో కొంత బురదజల్లి తాత్కాలికంగా మీడియా మేనేజ్‌మెంట్ ద్వారా రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకునే కాంగ్రెస్ వాళ్లకు చెప్పేదొకటే.. నిజం నిలకడమీద తెలుస్తుందన్నారు. మీరు ఇవ్వాళ జల్లే బురద నన్నుగానీ, మా పార్టీని కానీ ఎట్టి పరిస్థితుల్లో మాధృష్టిని మరల్చలేదన్నారు. మేము మాట్లాడుతూనే ఉంటాం. కొట్లాడుతూనే ఉంటాం. గత ఏడాది కాలంగా విద్యుత్ చార్జీలు పెంచొద్దని కొట్లాడింది బీఆర్ఎస్. లగచర్లలో రైతులను జైల్లో పెడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడితే అడ్డుకున్నది బీఆర్ఎస్. ఆరు గ్యారంటీలను అమలు చేయకపోతే అడుగడుగునా నిలదీసింది కేసీఆర్ బృందం. మా దృష్టిని మేం మరల్చం. నామీద కేసుపెట్టి నన్నేదో చేసి దానివల్ల మా పార్టీ క్యాడర్‌ను, నాయకత్వాన్ని నువ్వు దారి మళ్లింపు, దృష్టి మళ్లింపు దిశగా ప్రయత్నం చేస్తానని అనుకుంటున్నవ్ రేవంత్ రెడ్డి. అది నీవల్ల కాదు. ముమ్మాటికీ నువ్విచ్చిన 420 హామీలపై ప్రశ్నిస్తూనే ఉంటాం. ఇదే కాదు ఎన్ని కేసులు పెట్టినా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై, ఈ దేశంలోని చట్టాల మీద, భారత రాజ్యాంగంపై మాకు సంపూర్ణ గౌరవం, విశ్వాసం ఉన్నది. నువ్వు ఏ ప్రశ్నలన్నా అడుగు సమాధానం మావద్ద ఉంది. ఎందుకంటే మేం నిజాయితీగా ఉన్నాం. నీలాగా లుచ్చా పనులు చేయలేదు, తుచ్ఛపు పనులు చేయలేదు. చేయబోము. నికార్సయిన తెలంగాణ బిడ్డగా.. కేసీఆర్ రక్తం పంచుకుని పుట్టిన కొడుకుగా చెబుతున్నా.. తెలంగాణ కోసం అవసరమైతే చస్తాను తప్ప ఇలాంటి లుచ్చాల ముందు తల వంచను. తప్పకుండా కొట్లాడుతూనే ఉంటా. పోరాడుతూనే ఉండా. తెలంగాణ జయించేదాకా, కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణ బయటకు వచ్చేదాకా కొట్లాడుతూనే ఉంటా'నని కేటీఆర్ స్పష్టం చేశారు.

## అమల్లోకి వచ్చిన భూభారతి చట్టం

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఈ చట్టాన్ని రూపొందించామని పేర్కొన్నారు. ఇందులో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరి అభిప్రాయాలను క్రోడీకరించి సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు వివరించారు. ఈ చట్టానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. డిసెంబర్ 20వ తేదీన భూభారతి బిల్లును తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన విషయం తెలిసిందే. అనంతరం డిసెంబర్ 30వ తేదీన గవర్నర్ కార్యాలయానికి భూభారతి బిల్లు చేరింది. ఈరోజు భూభారతి చట్టానికి ఆమోదం తెలుపుతూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. దీంతో త్వరలోనే భూభారతి మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనుంది. మార్గదర్శకాలపై సర్కార్ కసరత్తు చేస్తోంది. ఆర్వోఆర్ - 2020 వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా విచ్ఛిన్నం చేసిందని విమర్శించారు. కొందరికి సేవ చేయడానికి మాత్రమే పరిమితమైన రెవెన్యూ సేవలను అందరికీ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాగా... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణిని రద్దు చేసి భూభారతి పోర్టల్‌ను ఏర్పాటు చేసింది. ర్వోఆర్-2020ను కూడా పూర్తిగా ప్రక్షాళన చేస్తూ.. ప్రభుత్వం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చింది. ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమల్లోకి రానుంది. గత ఏడాది డిసెంబర్ 18న భూభారతి చట్టం బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. అదే నెల 20, 21 తేదీల్లో శాసనసభ, మండలి ఆమోదం తెలిపింది. ఆపై గర్నవర్‌కు ఈ బిల్లును పంపగా.. ఈరోజు భూభారతికి ఆమోదం తెలిపారు గవర్నర్. భూభారతితో రైతులకు ప్రయోజనం చూకూరుతుందని ఇది వరకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలిపారు. గత ప్రభుత్వంలో కొందరి గుప్పిట్లోనే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు విస్తరించడానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. గ్రామాలలో రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమించబోతున్నామని, ఇప్పటికే కసరత్తు కొలిక్కి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఆలోచనల కు అనుగుణంగా రెవెన్యూ విభాగం పనిచేయాలన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని.. రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువ చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక వెబ్‌సైట్‌ను మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన 95శాతం పూర్తయిందని మంత్రి తెలిపారు. జీహెచ్‌ఎంసీలో 88శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయ్యిందని వివరించారు.

# ఎందుకింత నిర్లక్ష్యం ?

- ఘటనపై ఆరా.. క్షతగాత్రులకు పరామర్శ
- బాధ్యత సక్రమంగా నెరవేర్చరా? : చంద్రబాబు



**అమరావతి,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుపతి ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న రాత్రి తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల పంపిణీలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా మరో 48 మంది గాయపడ్డారు. ఘటనలో గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించేందుకు గాను గురువారం విజయవాడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో తిరుపతికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని సందర్శించి అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.వేలాది మంది టోకెన్ల కోసం వస్తారని తెలిసికూడా అందుకు అనుగుణంగా ఎందుకు ఏర్పాట్లు చేయలేదని ప్రశ్నించారు. అధికారులకు బాధ్యతలు ఇస్తే వాటిని సక్రమంగా నెరవేర్చే బాధ్యత లేదా అంటూ టీటీడీ ఈవో, కలెక్టర్, ఎస్పీలపై మండిపడ్డారు. ఎందుకు జరిగింది ఈ ఘటన అంటూ నిలదీశారు. తమాషాగా ఉందా? పద్ధతి ప్రకారం పనిచేయడం నేర్చుకోండి అంటూ చురకలంటించారు. క్యూలైన్ స్థలం వద్ద 2వేల మంది మాత్రమే ఉండేందుకు సరిపడ స్థలముంటే 2500 మంది ఎలా అనుమతిచ్చారని ,ఉదయం నుంచి టోకెన్లు జారీ చేస్తుండగా ఈ ఒక్క కేంద్రంలోనే రాత్రి ఎందుకు ప్రారంభించారని ప్రశ్నించారు. భక్తుల నుంచి ఫిర్యాదులు వచ్చాక ఏం చేశారని అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈవో మాట్లాడుతూ భక్తులు కూర్చున్నప్పుడు పరిస్థితి బాగానే ఉందని, బయటకు వదిలేప్పుడు ఒక్కసారిగా పరిస్థితి అదుపు తప్పిందని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా సహాయ చర్యలు, అంబులెన్స్‌ల గురించి చంద్రబాబు ఆరా తీశారు.




## జిహెచ్ఎంసి వద్ద కంట్రాక్టర్ల మెరుపు ధర్నా

- బకాయిల చెల్లింపు కోసం డిమాండ్
- పెట్రోల్ పోసుకుని కొందురు ఆత్మహత్యాయత్నం
- కంట్రాక్టర్లతో చర్చించిన కమిషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జీహెచ్ఎంసీ కార్యాల యం ఎదుట బల్దియా కాంట్రాక్టర్లు మెరుపు ధర్నాకు దిగారు. గురువారం ఉదయం కాంట్రాక్టర్లంతా ధర్నాకు దిగారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలంటూ వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే తమకు రావాల్సిన బకాయలు రూ. 1100 కోట్లు చెల్లించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో ఓ కాంట్రాక్టర్.. ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పూనుకొన్నాడు. అక్కడే ఉన్న సహచర కాంట్రాక్టర్లు.. అతడి ప్రయత్నాన్ని అడ్డుకొన్నారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జీహెచ్ఎంసీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల బాధతో కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు ఆందోళనకు దిగారు. కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైఠాయించిన కాంట్రాక్టర్లు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏడాదిగా బిల్లులు చెల్లించడం లేదని కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డారు. ఇంతలోనే ఉన్నట్టుండి ఇద్దరు కాంట్రాక్టర్లు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. తోటి కాంట్రాక్టర్లు వారిని అడ్డుకుని పెట్రోల్ బాటిళ్లను లాగేసుకున్నారు. అప్రమత్తమైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లను చర్చలకు పిలిచారు. పెండింగ్ బిల్లులపై కమిషనర్ ఇలంబర్తి.. కాంట్రాక్టర్లతో చర్చలు జరిపారు. పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన కాంట్రాక్టర్లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంట్రాక్టర్ల ఆందోళనల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## 'రైతు గుర్తింపు ఐడీ' తప్పనిసరి




**న్యూఢిల్లీ,జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'పీఎం కిసాన్ సమ్మాన్' పథకం కింద దేశవ్యాప్తంగా రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఇకపై ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే నూతన లబ్దిదారులు 'రైతు గుర్తింపు ఐడీ'ని పొందడం తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతు గుర్తింపు ఐడీ పొందిన లబ్దిదారుల పేర్లను మాత్రమే స్కీమ్‌లో నమోదు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ నిర్ణయించింది.పీఎం కిసాన్ సమ్మాన్ పథకానికి నెలకు సగటున 2 లక్షల దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో కేంద్రం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. రైతు గుర్తింపు ఐడీ ఉంటే దరఖాస్తు చేసుకున్న రైతుకు సొంత భూమి ఉందా? లేదా? అనేది తెలుస్తుందని, పథకానికి దరఖాస్తు చేసుకోవడం కూడా సులభంగా మారిపోతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కోసం 'ఫార్మర్స్ రిజిస్ట్రీ'లో పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, దరఖాస్తు ఫామ్‌లో రైతు గుర్తింపు ఐడీని ఇవ్వాల్సి ఉంటుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. కొత్త లబ్ధిదారులకు తప్పనిసరి అయిన ఈ విధానం ఇప్పటికే 10 రాష్ట్రాల్లో 2025 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిందని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కూడా తప్పనిసరి చేస్తూ సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు.నిజమైన రైతుల గుర్తింపు, మరిన్ని రైతు సంక్షేమ పథకాలను వర్తింపజేసేందుకు గుర్తింపు ఐడీ చాలా ముఖ్యమని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కాగా, రైతు గుర్తింపు కార్డుపై రైతు పేరుతో పాటు భూమి ఎవరిది? ఆ భూమిలో పండిస్తున్న పంట ఏమిటి? రైతు పొందుతున్న సంక్షేమ పథకాల వివరాలు ఉంటాయి.

# ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యుల అరెస్ట్



**హనుమకొండ ప్రతినిధి: జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 06 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి తెలిపారు. సుబేదారి పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి దేవేందర్ రెడ్డి, సుబేదారి ఇన్స్పెక్టర్ పి. సత్యనారాయణ రెడ్డి తో కలిసి, వివరాలను వెల్లడించారు. గురువారం అదాలత్ సెంటర్ వద్ద సుబేదారి సబ్ ఇన్స్పెక్టర్ గాలిబ్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా..నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా వెళ్తుండగా.., వారిని పట్టుకుని విచారించగా హనుమకొండ మచిలీ బజార్, పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ముసుకుల అఖిల్, ముసుగుల అభిరామ్,ముస్కల సిద్ధార్థ, ముసకల మధుసూదన్ అనే వారుసుబేదారి, కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంనగర్, సాయి నగర్, బాలసముద్రం, భవాని నగర్, నయీమ్ నగర్, అమరావతి నగర్ ప్రాంతాలలో రాత్రి సమయాలలో ఇళ్లల్లో ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగతనం చేసి వాటిని అమ్మి, వచ్చే డబ్బుతో జల్సాలు చేయాలని నిర్ణయించుకున్నారని, అరెస్టు చేసిన నలుగురు నిందితుల నుండి రూ. 4,60,000 విలువగల (6)ద్విచక్ర వాహనాలను 3 సెల్ ఫోన్ల స్వాధీనం చేసుకొని, రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందితులను పట్టుకొని చోరీ సొత్తును స్వాధీన చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి. ఇన్స్పెక్టర్ గాలిబ్, ఏఎస్ఐ పాపయ్య, హెడ్ కానిస్టేబుల్ రోషన్ అలీ, కానిస్టేబుల్ అఖిల్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు రామారావు, ఫణి, ఘాలిబ్ లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి రూ. 27వేల ఆర్థిక సహాయం

● కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటాము



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 8 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ హన్మకొండ ఎర్రగట్టు గుట్ట వద్ద ప్రవైట్ హాస్టల్ నడుపుకుంటున్న పసులుటి విజయ్ కుమార్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రైవేట్ హాస్టల్ సభ్యుల తరపున రూ. 27,000/- ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ప్రైవేట్ హాస్టల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. పవన్ కుమార్ మాట్లాడుతూ.. వారి కుటుంబ సభ్యులకు, వారి పిల్లలకు మీము ఎల్లవేళలా అండగా ఉంటాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బోయిని చంద్రమౌళి, మోడం కవిత గౌడ్, రావుల కరుణాకర్, నాగపూరి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల గురుకుల పాఠశాలలో 194 వ ముస్లిం తొలి మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి వేడుకలు...

**కరీంనగర్ రూరల్, జనవరి 09 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలోని స్థానిక తెలంగాణ అల్ప సంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాలలో 194 వ ముస్లిం తొలి మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫతిమా జేయంతిని పురస్కరించుకుని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలోని ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో గణంగా సన్మానిచ్చడం జరిగింది ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మమ్మద్ హసీనా జరిపించారు. ఈ కార్యక్రమంలో నా కాంగ్రెస్ మహిళలు ఐలా ప్రసన్న ఊరడి లత జోతీరెడ్డి శిల్పా సరిత సఫీయా తిరుపతమ్మ వాణి భాగ్య రాచపల్లి ప్రసాద్ శివ ప్రసాద్ పొత్తూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేవరుప్పుల మండల నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ,పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి





**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయంను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.నూతన కార్యాలయాన్ని ప్రారంభించి, ఎమ్మెల్యే యశస్విని ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి , పార్టీ కార్యకర్తలకు శు భాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యలు వినేందుకు మరియు పరిష్కరించేందుకు ఉపయోగపడాలని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి విధేయతతో సేవ చేస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాలి అని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ గౌరవనీయమైన చరిత్రను, గాంధీ, నెహ్రూ వంటి నాయకుల ఆదర్శాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత ముఖ్య పాత్ర పోషించాలని ఎమ్మెల్యే చెప్పారు.ఈ కార్యాలయం ద్వారా మండల స్థాయిలో ప్రజల సమస్యలను సేకరించి, వాటి పరిష్కారానికి ప్రయత్నించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, రోడ్లు, మరియు నీటి వసతులపై కృషి చేస్తామని హామీ ఇచ్చారు. యువత కాంగ్రెస్ పార్టీకి మరింత జోష్ మరియు కొత్త ఆలోచనలను తీసుకురావాలని సూచించారు. పటిష్ఠ నాయకత్వం అందించేందుకు యువతను ప్రోత్సహిస్తామన్నారు .పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త కార్యాలయం మండల కాంగ్రెస్ కార్యకర్తలకు పరిశ్రమ కేంద్రమయ్యేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజల భవిష్యత్తు మార్గనిర్దేశంలో కార్యకర్తలు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు.పార్టీ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని, స్థానిక ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి శ్రమించాలి అని సూచించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని, ఒకతైగిని నింపింది. నూతన కార్యాలయం స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రంగా మారి, ప్రజలకు సహాయపడుతుందనే నమ్మకం వ్యక్తమైంది.ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మరియు ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి, మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి తమ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్, మండల పార్టీ ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ లను క్షేత్ర స్థాయిలో అమలు చేసేంత వరకు పోరాటాలు..

● ఇంటింటి సర్వే లో వెల్లడించిన సమస్యలపై సిపిఎం భారీ ధర్నా




**గార్ల, జనవరి 9(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను వెంటనే అమలు చేసి పేదలు,రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్,అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. సిపిఎం అధ్వర్యంలో ఇటివల చేపట్టిన ఇంటింటి సర్వే లో సర్వే బృందం దృష్టి కి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అధ్వర్యంలో స్దానిక తహశీల్దారు,ఎంపిడివో కార్యాలయాల ఎదుట గురువారం భారీ ప్రదర్శన, ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని కాని పూర్తి స్దాయిలో గ్యాస్, విద్యుత్ సబ్సిడీ లు,రైతులకు పూర్తిగా రుణాలు మాఫి కాకపోవడం,క్షేత్రస్థాయిలో అమలు కాలేక పోవడంతో, ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులు అందకుండా పోతున్నాయని అందోళన వ్యక్తం చేశారు. పదేండ్లు గా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందని నిరుపేద లు లక్షలలో ఉన్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అధికార పార్టీ నాయకుల జోక్యం లేకుండా చూడాలని అర్హులైన ప్రతి పేద వాడికి ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్దానిక సివిల్ ఆస్పత్రిలో పూర్తి స్దాయిలో వైద్యులు, ముఖ్యంగా మహిళ వైద్యురాలు ను నియమించాలని, వరి ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసి వెంటనే మార్కెట్ కు తరలించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల కాలం గా రాకపోకలతో ఇబ్బందులు పడుతున్న రాంపురం, మద్దివంచ గ్రామాల ప్రజల కష్టాలను తీర్చడానికి చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.ఎలాంటి షరతులు లేకుండా భూమి లేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయాలని,ముత్తితండా,డాక్య తండా లలో అసంపూర్తిగా ఉన్న బిటి రోడ్డు ను నిర్మాణం చేపట్టాలని డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారు రవీందర్, ఎంపిడివో మంగమ్మ లకు అందజేశారు.ముందుగా సిపిఎం కార్యాలయం నుండి పట్టణ పురవీధుల గుండా అయా కార్యాలయాల వరకు భారీ ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కె.ఈశ్వర్ లింగం, వి.పి వెంకటేశ్వర్లు,ఎ.వీరాస్వామి, యం.నాగమణి,బి.లోకేశ్వరావు, ఎస్.కె మౌలానా,జె.సత్యం,కై.బాబు, వి.కొండయ్య, వి.పద్మ,ఎస్. నాగరాజు, వెంకటరెడ్డి,వీరభద్రం,మల్లయ్య,ప్రవీణ్, సర్వర్, తదితరులు ఉన్నారు.




# పిసిడబ్ల్యూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఖానాపురం ఎస్.ఐ. రఘుపతి





**ఖానాపురం, జనవరి 09(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్ ఐ )సి.ఏచ్.రఘుపతి తో పి సి డబ్ల్యూ ప్రింట్ మరియు న్యూస్ ఛానల్,2025 నూతన క్యాలెం డర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ రఘుపతి మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటూ ప్రజల సమస్యల పై పోరాడుతూన్న జర్నలిస్ట్ల పాత్ర గొప్పదని వారు కొనియాడారు. అలాగే ఖానాపురం మండల ప్రజలందరికి అడ్వాన్స్ గా బోగి, మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్ట్ మిత్రులు, పోలీస్ సంబ్బంది పాల్గొన్నారు.

# పిసిడబ్ల్యూ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- తాసిల్దార్ కిరణ్ కుమార్



**ఖానాపురం, జనవరి 09(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలోని మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కిరణ్ కుమార్ తో పిసి డబ్ల్యూ ప్రింట్ మరియు న్యూస్ ఛానల్,2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. తాసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారదిగా ఉంటూ ప్రజల సమస్యల పై పోరాడుతూన్న జర్నలిస్ట్ల పాత్ర గొప్పదని వారు కొనియాడారు. అలాగే ఖానాపురం మండల ప్రజలందరికి నూతన శుభాకాంక్షలు మరియు అడ్వాన్స్ సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రులు, ఆర్ఐలు సత్యనారాయణ, స్వామి, మరియు జర్నలిస్ట్ మిత్రులు సంబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తిపై భయం వీడుదాం

- జాగ్రత్తలు పాటిద్దాం అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్ఎంపివీ వైరస్ వ్యాప్తి చెందుతుందని వైరస్ పట్ల ప్రజల్లో అవగాహన జాగ్రత్తలకు కరపత్రం ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు. కరపత్రం ఆవిష్కరణ ద్వారా ప్రజల్లో పలు సోషల్ మీడియా వేదికలలో వస్తున్న తప్పుడు ప్రచారాలకు ప్రజల్లో అవగాహన పెరుగుతుందని,భయం లేకుండా జాగ్రత్తలను పాటిస్తారని అన్నారు. ఇటీవల ima ఆధ్వర్యం లో కుక్క కాటు, పాము,తెలు కాటు వంటి చికిత్సలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని,జూనియర్ వైద్యులకు చికిత్స మెలకువలు శిక్షణ ఇచ్చారని అభినందించారు ఎమ్మెల్యే. రోగం వచ్చాక చికిత్స కన్నా రోగం రాకుండా జాగ్రత్తలు పాటించడం ఉత్తమ మార్గం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హేమంత్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా.సుధీర్, డాక్టర్ వోడ్నాల రజితలు పాల్గొన్నారు.





# 108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం

**నడికూడ,జనవరి 09(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ-కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి చెందిన వక్కల అఖిల రెండవ కాన్పు పురిటినొప్పులతో బాధపడుతూ108 అంబులెన్స్ కొరకు కాల్ చేయగా నడికూడ 108 అంబులెన్స్ లో హన్మకొండ లోని జీ ఎం హెచ్ హాస్పిటల్ లి తరలిస్తుండగా నొప్పులు అదికమవడంతో మాదన్నపేట్ శివారులో అంబులెన్స్ ని పక్కకి ఆపి పైలట్ వెంకటేష్ సహాయంతో, ఈ ఆర్ సిపి డాక్టర్ కాశిరెడ్డి సూచనలతో ఈ ఎంటి వక్కల సంజీవ్ సుఖప్రసవం చేయగా పండంటి బాబు జన్మించారు. ఇద్దరు క్షేమంగా ఉన్నారు. తల్లి బిడ్డలను కమలాపూర్ హాస్పిటల్ కి తరలించారు ఈ సందర్భంగా108 సిబ్బందిని కుటుంబసభ్యులు, గ్రామస్తులు, అభినందించారు. అఖిల మొదటి కాన్పు కూడా108 అంబులెన్స్ లొనే కావడం కొసమెరుపు.

# బిజెపి నర్సంపేట మండల పట్టణ అధ్యక్షులు ఎన్నిక



**నర్సంపేట, జనవరి 09, (పీసీడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ నూతన అధ్యక్ష పదవి ఎన్నికలో నాపై నమ్మకం ఉంచి సహకరించిన నన్ను ఎన్నుకున్న నర్సంపేట పట్టణ బూత్ అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు మరియు పార్టీ నాయకులకు అలాగే నాపై నమ్మకం వుంచి నన్ను నియమించిన వరంగల్ జిల్లా బిజెపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి వేముల నరేందర్ రావు అన్నకి, బిజేపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డికి, బంగారు శృతి అక్క కి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి అందరికీ పేరు పేరున నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు,అని గూడురు సందీప్,బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా తెలిపారు.

# కోతుల దాడిలో మహిళకు గాయాలు

**జగిత్యాల, జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోతులు మూకుమ్మడి దాడి చేసి మహిళను తీవ్రంగా గాయపరిచిన ఘటన మల్యాల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. కేంద్రంలో నివసిస్తున్న అమృతమ్మ అనే మహిళ ఇంట్లోకి 20, 30 కోతులు చోరపడ్డాయి. ఇంట్లో ఉన్న వస్తువులను చిందర వందర చేసి, మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. స్థానికులు 108కి కాల్ చేసి మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



# స్థానిక సమరంలో సత్తా చాటుతాం...

- కాంగ్రెస్ హవా కొనసాగిస్తాం
- పార్టీ శ్రేణుల్లో సమరోత్సాహం
- ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...



**మానకొండూర్,జనవరి 09(పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.స్థానిక సమరంలో కాంగ్రెస్ విజయం ఖాయమని,ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న మానకొండూర్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు విజయవంతమయ్యాయని, పార్టీశ్రేణులంతా సమావేశాలకు ఉత్సాహంగా తరలి వచ్చారని, వారిలో సమరోత్సాహం కనిపించిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళ్లాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల మధ్య గల తేడాలను ప్రజలకు విడమరచి చెప్పాలని,అలాగే స్థానిక సమరానికి సమాయత్తం కావాలని,ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పని చేయాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు. ఎన్నికల్లో పంచాయతీ ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తామని, పంచాయతీలపై పార్టీ పతాకాలు ఎగురవేస్తామని కార్యకర్తలు ధీమాగా చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల వల్ల అన్ని వర్గాలు ప్రజలు లబ్ధిపొందుతున్నారని, ప్రభుత్వ పథకాలతోనే గెలుపు మార్గం సుగమవుతుందని ఆయన ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మానకొండూర్ నియోజకవర్గంలో 330 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి వివరించారు. గత బీఆర్ఎస్ నిర్బంధ, నిరంకుశ పాలనలో ప్రజలు అష్టకష్టాలకు గురయ్యారని, ఓట్లేసి గెలిపించిన ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా ముఖం చాటేశారని ఎమ్మెల్యే విమర్శించారు.అందుకే తెలంగాణ ప్రజలు కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ కు పట్టం గట్టారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని, కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ముఖ్యంగా రైతుల కళ్లల్లో ఆనందాన్ని చూడగలుగుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజలందరికీ అండగా నిలుస్తున్నామన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పట్ల విశ్వాసంతో ఉన్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి

- ఆ వ్యక్తిని సస్పెండ్ చెయ్యడం సరైనదే..
- కంబాల ముసలయ్య (కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు)



**బయ్యారం, జనవరి 9(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో పార్టీకి వ్యతిరేకంగా వర్గాల పేరుతో పార్టీ విచ్చిన్నం చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని బాలాజీ పేట గ్రామంలో ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ, అంటూ నాయకుడి లా చెలామణి అవుతూ,ఒంటెద్దు పోకడలు పోవడాన్ని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చెయ్యడాన్ని గుర్తించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడి శ్రీనివాస్ బత్తిని రామ్మూర్తి ని పార్టీ నుండి బహిష్కరణ చేయడం సరైందేనని గ్రామ అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తున్నానని, రాబోయే రోజుల్లో పార్టీ ని విచ్ఛిన్నం చేసే వారి పట్ల ఇలాంటి నిర్ణయలే ఉంటాయని తెలిపారు. రాబోయే ఎన్నికలలో గత ఎన్నికలలో మాదిరిగా కలిసికట్టుగా ఏ విధంగా పనిచేశామో అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అన్నం సేవలు అజరామరం

**ఖమ్మం, జనవరి 9 (పీసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** స్థానిక ఏ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల శాంతినగర్ ఖమ్మం నందు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ను ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సేవా బాంధవుడు , అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు గౌరవ అతిథిగా విచ్చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంటర్ డీఐఈఓ రవిబాబు మాట్లాడుతూ మానవతా విలువలు కనుమరుగవుతున్న నేటి సమాజంలో కులమతాలకు అతీతంగా ఎందరికో అన్నం ఫౌండేషన్ తరపున సేవలు అందిస్తూ , ఎన్నో అనాధ శవాలకు తమ సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించి అనాధాశ్రమం నిర్వహిస్తూ ముందుకు వెళుతున్న అన్నం శ్రీనివాసరావు గారి సేవలు ప్రభుత్వం గుర్తించి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పుస్తకంలో వారి గురించి ముద్రించటం నిజంగా అభినందనీయం అని పేర్కొన్నారు . అన్నం శ్రీనివాసరావు మాట్లాడుతూ చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలను అధిగమిస్తూ తన తల్లిదండ్రుల యొక్క ఆశీస్సులతో ఈ సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలి అనే దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని వచ్చే విధంగా , సమాజం పట్ల అవగాహనతో మెలగాలని కోరారు . ఇదే కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్ గోవిందరావు మాట్లాడుతూ కరోనా లాంటి క్లిష్ట పరిస్థితులలో అన్నం ఒక ఫ్రంట్ లైన్ వారియర్ గా నిలుచుని సాహసోపేతమైనటువంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు . వారి సేవలను గుర్తించి కళాశాల తరుపున అన్నం శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించుకొనుట జరిగింది. విశిష్ట అతిథిగా శాంతినగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణ కుమారి , ఇన్చార్జి డాన్ బోస్కో , కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .




# సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930పైన త్రీడి ఆర్ట్

- ప్రత్యేకంగా అభినందించిన రామగుండం ACP మడత రమేష్



**మంథని, జనవరి09(పీసీడబ్ల్యూ న్యూస్):** సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్న క్రమంలో భారత ప్రభుత్వం మనల్ని అప్రమత్తం చేయడానికి ఈమధ్య ప్రవేశపెట్టిన కాలర్ ట్యూన్ లో చెప్పబడే టోల్ ఫ్రీ నెంబర్ 1930 పైన ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ ని చూసి రామగుండం ACP మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరగాళ్లు ఫోన్ ద్వారా గానీ, మెసేజ్ ద్వారా గానీ, లింక్ ద్వారా గానీ మోసపోయి చాలామంది ఇబ్బంది పడ్తున్నారు. ఇలా మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలనీ, ఏదైనా మోసం జరిగినట్టు అనిపిస్తే వెంటనే 1930 కి ఫోన్ చేయాలని భారత ప్రభుత్వం హెచ్చరిస్తుంది. విన్నదానికన్న , చూసినదాని ప్రభావం ఎక్కువ ఉంటుందనీ, ప్రజల్లో అవగాహన తీసుకురావడానికి కృష్ణ చేస్తున్న ప్రయత్నాన్ని రామగుండం ACP మడత రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. కళ కేవలం వినోదానికి మాత్రమే కాకుండా సమాజంలో ముఖ్యమైన విషయాల కోసం కూడా ఉపయోగపడుతుందని కృష్ణ అభిప్రాయపడ్డారు.త్రీడీ ఆర్ట్ ద్వారా సమాజంలో అవగాహన తెచ్చే చాలా విషయాల పైన దాదాపు 20 నిమిషాల పాటు ACP, త్రీడి ఆర్టిస్ట్ కృష్ణ, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత ఖాజా మొయినుద్దీన్ చర్చించుకున్నారు.త్రీడీ ఆర్ట్ కి ఆకర్షితులైన కార్యాలయ సిబ్బంది ఆసక్తిగా ఫోటోలు దిగారు.

# సినిగేయ రచయిత, నంది అవార్డు గ్రహిత మిట్టపల్లి సురేందర్ జన్మదినం వేడుకలు..





**చిట్యాల, జనవరి 9(పీసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో మిట్టపల్లి మిత్ర మండలి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్ ఇన్ ఇన్ బుక్స్ మరియు పెన్నులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టపల్లి మిత్ర మండలి వ్యవస్థపాక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతం లో జన్మించి సినీ గేయ రచయిత గా రాణిస్తున్న మిట్టపల్లి సురేందర్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ముందు భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొంది భూపాలపల్లి జిల్లాకు పేరు ప్రాఖ్యతలు తీసుకురావాలని ఆశభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం శ్రీరామ్ రఘుపతి, గుంటూరు పల్లి మాజీ సర్పంచ్ పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, ప్రముఖ జానపద కళాకారులూ గోల్కొండ బుచ్చన్న, పుల్యాల నరేష్, యుగేందర్ జన్నే మిట్టపల్లి మిత్ర మండలి సభ్యులు మాసు రమేష్, పుల్ల అశోక్, సంజయ్, సన్నీ,కవులు కళాకారులూ, పాఠశాల ఉపాధ్యాయులు బుర్ర సదయ్య,రాజమౌళి, ఊర్మిళ, తదితరులు పాల్గొన్నారు.

# యువ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కె బోల్" కార్యక్రమం పోస్టర్ విడుదల..

- యువతదేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది
- ఈ కార్యక్రమం యువత యొక్క గొంతుకలను ప్రోత్సహించడం కోసం రూపుదిద్దుకుంది...

**కరీంనగర్ టౌన్, జనవరి 9(పిసిడబ్ల్యూ న్యూస్):** యువకాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్ ఆధ్వర్యంలో జనవరి 9, 2025న "యంగ్ ఇండియా కె బోల్" కార్యక్రమం పోస్టర్ విడుదల జరిగింది. ఈ కార్యక్రమం యువత యొక్క గొంతుకలను ప్రోత్సహించడం కోసం రూపుదిద్దుకుంది, ముఖ్యంగా వారు దేశంలోని ప్రజాస్వామ్య విధానాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు రూపొందించబడింది. ఈ పోస్టర్ విడుదల కార్యక్రమానికి యువకాంగ్రెస్ కార్యకర్తలు మరియు స్థానిక నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్యం శంకర్ మాట్లాడుతూ, యువతదేశ భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, "యంగ్ ఇండియా కె బోల్" వంటి కార్యక్రమాలు తదుపరి తరాల నాయకులను రూపొందించడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతకు వివిధ జాతీయ అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి ఒక వేదికను అందించడం లక్ష్యంగా ఉంది. యువతలో అవగాహన కల్పించి, వారికి దేశానికి సంబంధించిన అంశాలలో చురుకైన పాత్రను తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. కరీంనగర్ జిల్లా యువకాంగ్రెస్ ఆధ్వర్యంలో "యంగ్ ఇండియా కె బోల్" పేరుతో మరిన్ని చర్చలు, కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, పాలన వంటి అంశాలపై చర్చలు నిర్వహించనున్నారు, ఇవి నేటి యువత ఆత్మస్థైర్యానికి, ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటాయి. ఇంకా సమాచారం కోసం కరీంనగర్ జిల్లా యువకాంగ్రెస్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు లేదా భారత యువకాంగ్రెస్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శిలు అజీమ్,పర్లపెల్లి నాగరాజు , ప్రవీణ్, అసెంబ్లీ అధ్యక్షులు విద్నాల యజ్ఞేష్, చల్లూరి రాహుల్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఓరుగంటి కిషోర్, టౌన్ అధ్యక్షులు ఉప్పరి విశాల్, మండల అధ్యక్షులు కొక్కు సందీప్, గట్టు ప్రశాంత్, శ్రీకాంత్ యాదవ్, జాప శ్రవణ్, రమణ



# ఓరియంట్ సిమెంటు పవర్ ప్లాంట్‌లో విధులు నిర్వహిస్తున్న నాటకాల రాయుడికి సన్మానం





**• వేషాలు అంటే వెన్నతో పెట్టిన విద్య, ఏ వేషధారణలోనైనా రాణిస్తున్నాడు ఈ భగీరథుడు**

**• అతని వేషాలకు ముగ్ధుడై సన్మానించిన షేక్ బాబా?**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జనవరి 9(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇతనికి వేషాలు అంటే చిన్నప్పటి నుంచి ఎనలేని ప్రేమ. అతను కన్న కలలు కలగానే మిగిలిపోతుంది అన్న సమయంలో ఇతని వేషధారణలు చూసి అతని నాటకాలను మెచ్చుకొని 70 మంది కళాకారులు ఒకనిగా గుర్తింపు ఇచ్చి కరీంనగర్ లో సన్మానం చేశాడు షేక్ బాబా.ఏనాడూ అనుకోలేదు ఆయన తల్లిదండ్రులు ఇంతటి కళాకారుడుగా పేరు తెచ్చుకుంటాడు ఈ భగీరథుడు అని. మంచిర్యాల జిల్లా, భీమారం మండల వాస్తవ్యుడు బెల్లంకొండ లక్ష్మీ శంకర్ రెడ్డి తనయుడు భగీరథ రెడ్డి. మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కర్మాగారం పవర్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తూ కొన్ని సంవత్సరాలుగా సున్నపురాయి గనుల సేఫ్టీ మరియు ఎన్విరాన్మెంటల్ కల్చర్ యాక్టివిటీస్ లో చాలా చురుగ్గా పనిచేస్తూ 2011 సంవత్సరం మైన్స్ సేఫ్టీ పబ్లిసిటీ ప్రాపగండలో ఆల్ ఇండియా సిమెంట్ కంపెనీ కాంపిటీషన్లో మొదటి బహుమతిని అందుకున్న భగీరథుడికి ఓరియంట్ సిమెంట్ కర్మాగారానికి పేరు తెచ్చిన కళాకారుడు ఈ భగీరథుడు.ఎన్నో సేవా కార్యక్రమాలలో గత కొన్ని సంవత్సరాలుగా దేవాపూర్ సల్పల వాగు లో శ్రీ కల్కి మానవ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామ నవీన్ నవమి రోజున చల్లటి మంచినీళ్లు ఆదివాసి గిరిజనులకు అందిస్తూ వారి మన్ననలు పొందాడు. కర్మాగారంలో జరిగే ప్రతి సంవత్సరం సేఫ్టీ ఎన్విరాన్మెంట్ రోడ్డు భద్రత వారోత్సవాల్లో చురుగ్గా పాల్గొంటూ ఓరియంట్ సిమెంట్ కంపెనీ అధికారులతో ఎన్నో అవార్డులు తీసుకున్న మహోన్నతుడు. తనదైన శైలిలో ఎన్నో వేషా దారుణం వేసి ఆ పాత్రలకు న్యాయం చేసి చూపరు లందరినీ ఆకట్టుకుంటూ ముందుకు దూసుకెళ్తున్న ఇతడిని కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న మూడు నాలుగు జిల్లాల యూట్యూబ్ కళాకారులలో మన మంచిర్యాల జిల్లా దేవాపూర్ కళాకారుడిగా ఓరియంట్ సిమెంట్ కర్మాగారం ఆణిముత్యం బెల్లంకొండ భగీరథ రెడ్డికి సన్మానం చేయడం ఎంతో సంతోషదాయకం. కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఎందరో ఇతని అభినందించారు. ఓరియంట్ సిమెంట్ కర్మగారానికి పేరు తెచ్చిన ఇంతటి మహనీయునికి మేము సైతం అంటూ భగీరథుడిని కర్మాగారం ఉన్నతాధికారి సత్య బ్రత్ శర్మ, మరియు ప్లాంట్ హెడ్ బాల గిరిధర్, హెచ్ఆర్ జిఎం కులకర్ణి కళాకారుని అభినందించారు.భగీరథుడుకు ఇంత గుర్తింపు ఇచ్చి కరీంనగర్లో 70 మంది కళాకారులలో సన్మానం చేసిన బాబా అసోసియేషన్



ఫౌండర్ షేక్ బాబా ప్రతి సంవత్సరం ఎంతోమంది కళాకారుల కలలను వెలికితీస్తూ తన స్వంత ఖర్చులతో సన్మానాలు చేస్తూ నైపుణ్యం గల కళాకారులకు మంచి గుర్తింపునిస్తున్నారు. షేక్ బాబా చేస్తున్న ఈ కార్యక్రమానికి ఎందరో కళాకారులు వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తిప్పర్తి ప్రభువు, గద్దె ఉదయ్, సీతామాలక్ష్మి, రాజేష్, దామర మఠం అశోక్ ఎందరో కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం ఖజానా ఖాళీగా ఇచ్చిన ప్రజా సంక్షేమం మా ధ్యేయం

**• 69 లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ 23,47,500 రూపాయల చెక్కులు**

**• 49 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 49 లక్షల చెక్కులు**

**• రుణమాఫీ కానీ వారికి రుణమాఫీ, గ్రామసభ ద్వారా ఇందిరమ్మండ్లు**

**ఎంపిక: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**వెల్గటూర్, జనవరి 09(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** వెల్గటూర్ మండల కేంద్రంలోనీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశములో 69 సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులకు 23 లక్షల 47 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను, 49 మంది లబ్ధిదారులకు 49 లక్షల విలువగల చెక్కులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వ పాలకులు రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి అప్పుల రాష్ట్రంగా మాకు అప్పగించడం జరిగిందని,అయినప్పటికీ ఉన్న అప్పులను తీరుస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.సాగు చేసుకున్న రైతుకు భరోసా ఇచ్చే విధంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని,రైతులకు ఇప్పటికే 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేయడం జరిగిందని,ఇంకా ఎవరికైనా రుణమాఫీ కానీ వారు ఉంటే వారికి రుణాలను మాఫీ చేస్తామని,ఇందిరమ్మ ఇండ్లను కూడా గ్రామ సభ నిర్వహించి అర్హులైన లబ్ధదారులకు పంపిణీ చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తహసీల్దార్ రాంపల్లి శేఖర్,మండల అభివృద్ధి అధికారి రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుండేటి గోపిక జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గోళ్ల తిరుపతి, వెల్గటూర్ సహకార సంఘం అధ్యక్షులు గోలి రత్నాకర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజుల శ్రీనివాస్, యువత అధ్యక్షులు పూదరి రమేష్, మాజీ సర్పంచ్ లు మెరుగు మురళి గౌడ్, కొంగల జగదీశ్వర్ రెడ్డి,గుండాటి సందీప్ రెడ్డి, జిల్లా యువత జనరల్ సెక్రెటరీ గంద్ర శ్రీకాంత్ రావు, నల్ల తిరుపతి, రామగిరి నందయ్య, బందెల ఉదయ్, మాజీ సింగిల్ విండో జిల్లా డైరెక్టర్ పొనుగోటి రామ్మోహన్ రావు, మెరుగు నరేష్ గౌడ్, పోలోజి శ్రీనివాస్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 09జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై తమ ఉపన్యాసాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. గన్నేరువరం మండలం జంగపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో "టెడ్ ఎడ్ స్టూడెంట్స్ టాక్స్ క్లబ్" ను, విద్యార్థుల అవగాహన కోసం ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జంగపల్లి ప్రభుత్వ పాఠశాల టెడ్ ఎడ్ కోచింగ్ కోసం గుర్తింపు పొందిన రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ పాఠశాల అని చెప్పారు. ఈ గుర్తింపు వెనుక ఎంతోమంది ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి ఉందని తెలిపారు. ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుందన్నారు. విద్యార్థులంతా టెడ్ ఎడ్ లో పాల్గొనాలని సూచించారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమని అన్నారు.టెడ్ వేదికపై ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. ఆత్మవిశ్వాసంతో, శ్రద్ధతో ఏదైనా సాధ్యమేనని తెలిపారు. టెడ్ ఎడ్ లో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థుల్లో ప్రేరణ పెంపొందించే సినిమాలను చూపించాలని, ఆ సినిమాపై విద్యార్థుల అభిప్రాయాన్ని పేపర్ పై రాయించాలని సూచించారు. ఈ సందర్భంగా జంగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను సూచించే పిపిటిని కలెక్టర్ తిలకించారు. మత్తు పదార్థాలు, స్నేహిత, నషా ముక్త భారత్, కుక్కకాటు–జాగ్రత్తలు, కిచెన్ గార్డెన్, ఫోక్సో చట్టం వంటి వాటిపై విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రామ్ చరణ్ అనే విద్యార్థి గీసిన కలెక్టర్ చిత్రపటాన్ని కలెక్టర్ కు అందజేశారు. అనంతరం పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని, పంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, మండల విద్యాధికారి రామయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు కే.శారద పాల్గొన్నారు.




# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**- మంత్రి బండి సంజయ్ కుమార్**

**రామడుగు, జనవరి 0 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలం లోని గ్రామాలకు EGS ద్వారా 80 లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని బీజేపీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలకు నిధులు మంజూరు చేయడం పట్ల కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి వర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కు మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.అన్ని గ్రామాల ప్రజల పట్ల మరియు మండల శాఖ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మంత్రి పని చేస్తున్నారనివారుఅన్నారు. రాబోయే రోజుల్లో అత్యధిక నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారని వారు అన్నారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం మాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేస్తాం

**• శాతవాహన JAC వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 09జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు కరీంనగర్ లోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో శాతవాహన జేఏసీ వ్యవస్థాపక చైర్మన్ చెన్నమల్ల చైతన్య మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా గౌరవ పాత్రికేయ మిత్రులకు తెలంగాణ ఉద్యమాభివందనాలు జంగులో జెండాలు మోసినోళ్లు తరగతి గదిలో చదివినోళ్లు పోరులో ఒరవడి మార్చినోళ్ళు ఒక్కరా ఇద్దరా విద్యార్థి వీరులు నాడు తెలంగాణ పోరులో నేలరాలిన ఆతారాలు... ఈ విధంగా కొట్లాడి సాధించినటువంటి తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా పదేళ్ల కాలంలో సుభిక్షంగా ఉన్నటువంటి ఒక తెలంగాణ రాష్ట్రంలో ఈనాడు గురుకులల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనపై మొన్నటికి మొన్న ఆసిఫాబాద్ జిల్లాలో వాంకిడిలో శైలజ అనే అమ్మాయి మృతిచెందగా దాంతోపాటుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 52 మంది విద్యార్థులు చనిపోవడం చాలా బాధాకరం. ఆ సంగతి మరక ముందే కరీంనగర్ జిల్లాలో బాలికల పాఠశాలలో 32 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం దుర్మార్గమని మరి ఎందుకు ఈ ప్రభుత్వము మొద్దు నిద్ర పోతావుంది ఇలా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే రాబోయే రోజులలో మేము మిమ్ములను గద్దెదింపే దిశగా పనిచేస్తామని, అదే విధంగా గత ప్రభుత్వంలో గురుకులాలను నిర్మించి ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ గురుకులాలను ఎస్టాబ్లిస్ చేసి పేద విద్యార్థులు చదువుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఖచ్చితంగా మా మా కొడుకుల బిడ్డలు ఉన్నతంగా ఎదుగుతారని ఆశించిన తరుణమది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎక్కడ చూసినా గురుకులాల్లో ఫుడ్పాయిన్ తోటి చాలామంది ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఏం పట్టనట్టుగా వ్యవహరించడం బాధాకరం. ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా సీఎం దగ్గరనే విద్యాశాఖ పెట్టుకొని ఈ తెలంగాణ ప్రజల పైన పేద ప్రజల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడు. మరి ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు. అలాగే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కూడా ఇట్టి విషయాలు పట్టించుకోకుండా రాజకీయం చేస్తున్నారు. అదేవిధంగా చాలామంది కూడా ఎమ్మెల్యేలు కావచ్చు మంత్రులు కావచ్చు అందరూ కూడా ఇప్పటికి కూడా పరిస్థితి గురించి తెలుసుకోకుండా, రాజకీయాలలో బిజీబిజీగా గడుపుతున్నారు. గురుకులాలలో చదువుకోని ఒక ఐఏఎస్ ,ఐపిఎస్ అవుతారు అని కలగన్న విద్యార్థులు తల్లిదండ్రులు ఈరోజు ఫుడ్ పాయిజన్ అయిన కారణంగా వాళ్లు మానసికంగా చాలా ఇబ్బంది గురవుతున్నారు. విద్యార్థుల పైన అరకొర ప్రేమ చూపినట్లయితే మీ యొక్క ప్రభుత్వాన్ని గద్ద దింపడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతంమైతే అసలు ఊరుకునేది లేదని రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్ష చేపడతామని,మంత్రులను ఎమ్మెల్యేలను నగరంలో తెలియకుండా అడుగడుగున అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. జేఏసీ విద్యార్థి నాయకులు నైతం మహేష్, బండ అశోక్, ఉట్కూరి అనుఫ్ రెడ్డి, అనోత్ అరుణ్ తేజ, సయ్యద్ అబ్దుల్ గఫార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి ,09జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్నా అగాపే ఆశ్రమంలో తాడిపత్రిలో నివాసముంటున్న అడవాల రామన్న, భార్య శ్రీదేవి వారి కుమారుడు ప్రశాంత్, కోడలు వైభవి, మనవడు ప్రశస్త పాల్ కేశఖండన కార్యక్రమాన్ని ఆశ్రమంలో కుటుంబంతో కలిసి వచ్చి ఘనంగా జరిపించారు.అలాగే ఆశ్రమంలోని వారికి అందరికీ భోజనాలు సిద్ధపరచి వచ్చిన వారందరికీ అన్నదానం చేశారు.పాల్ అమ్మమ్మ ఉమాదేవి, తాతయ్య నాగేశ్వరరావు, బాబాయ్ ప్రతాప్, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమం బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడే వైష్ణవ తేజస్సు ఉత్తరద్వారా దర్శనం'వైకుంఠ ద్వారం'

● ఉత్తర ద్వారా దర్శనం అంటే ఏంటి? ఎందుకు వచ్చింది?

● ఉత్తర ద్వారా దర్శనం నుండి వైకుంఠ ద్వార దర్శనంగా ఎందుకు పిలవబడుతుంది

● ముక్కోటి ఏకాదశి ఎలా అయ్యింది?




**బయ్యారం, జనవరి 9 (పిసిడబ్ల్యూ ప్రతినిధి):** దైవం(పాజిటివ్ వైబ్స్) అనేది నలుమూలల విస్తరించబడి ఉన్నది కానీ ప్రత్యేకించి ఈ మార్గశిర మాసం లో ధనుర్మాసం ప్రాముఖ్యత విషయంలో 'ముక్కోటి ఏకాదశి' అనే శీర్షిక బాహ్య ప్రపంచంలోకి ఎందుకు రావాల్సి వచ్చింది? అనే విషయంలో అనేక కారణాలు భారత, రామాయణ, శివ, మార్కండేయ ,భాగవత, స్కంద పురాణాలతో పాటు యుగ నియమాలను అనుసరించి ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా ఈ రోజును విశిష్టంగా ఆదరిస్తున్న క్రమంలో అసలు ముక్కోటి ఏకాదశి లేదా ఉత్తర ద్వారా దర్శనం లేదా వైకుంఠ ద్వార దర్శనం అనేది ఏ విధంగా ఏర్పడింది అనేది చూస్తే మహా విష్ణువు కలియుగంలో ఏ విధంగా దర్శన నియమాలు ఉంటాయో భారతీయ పుర ప్రముఖుడు శ్రీమత్ రామాంజనేయులు స్వామి తెలిపిన విధంగా శ్రీరంగం లో శ్రీ మహా విష్ణు భక్తుడు విష్ణుచిత్తు ఆళ్వార్ ఉండేవారు. ఆయన వైకుంఠ ఏకాదశి రోజున ఉత్తర ద్వారంలో శ్రీ మహా విష్ణువును దర్శనం చేసుకున్న సమయంలోనే మోక్షం లభించిందని స్థలం పురాణం చెబుతోంది. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకున్న విష్ణుచిత్తుడుకి మోక్షం లభించిన దగ్గర నుండి ఉత్తర ద్వారదర్శనం అనే దర్శనానికి బాగా ప్రాచుర్యం పెరిగిపోయింది. అప్పటి నుండే వైకుంఠ ఏకాదశి రోజున విష్ణువును దర్శించు కుంటే మోక్షంతో పాటు సకల శుభాలు కలుగుతాయని విష్ణు భక్తులందరు నమ్ముతారు. ముక్కోటి దేవతలు ఏకాదశి రోజున బ్రహ్మీ ముహూర్తంలో శ్రీ మహావిష్ణువును దర్శించు కుంటారు. కాబట్టే ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అనే పేరొచ్చింది. ముక్కోటి దేవతలు శ్రీ మహావిష్ణువును దర్శించుకన్న రోజున తాము కూడా మహావిష్ణువును దర్శించుకుంటే తమకు కూడా శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.శ్రీ మహా విష్ణువే కలియుగంలో శ్రీ వెంకటేశ్వరుడి అవతారంగా, త్రేతా యుగంలో శ్రీరాముడిగా, తదనంతరం నరసింహా, వరాహ నరసింహ లుగా ఇతిహాసాలు, భారతీయ మూలాలలో పేర్కొన్నబడిన విధంగా భారత, భాగవత, రామాయణం, శివ, స్కంద, మార్కండేయ పురాణాలు సాక్ష్యాలుగా ఆయా యుగాల ప్రకారం మహావిష్ణువు ను ప్రత్యేకించి ఈ రోజులో ఉత్తరాభిముఖంగా దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని హిందూ పురాణం తెలుపుతుంది. ఆ క్రమంలో త్రేతా యుగం కలియుగం సంధి భాగంలో తిరుమలలో స్వయంభూగా వెంకటేశ్వరుడు వెలిసారు కాబట్టి భక్తులందరు తిరుమలను కలియుగ వైకుంఠంగా పిలుస్తారు. అందుకనే వైకుంఠ ఏకాదశి రోజున త్రేతా యుగం నుండి శ్రీరాముడైనా, నారసింహుడైన, వెంకటేశ్వుడైనా మహావిష్ణువుగా భావించి ఈ రోజున ఉత్తర ద్వారం గా (వైకుంఠ ద్వారంగా) ఆయా రూపాలను దర్శించుకోవాలని అఖిలాండ భక్తకోటి కోరుకుంటారు. ఏడాదిలో ఒక్కరోజున వచ్చే వైకుంఠ ఏకాదశిని పరమ పవిత్రంగా భావిస్తారు. అందుకనే ఆ రోజున శ్రీవారిని దర్శించు కునేందుకు భక్తులు తహ,తహలాడుతారు. ఏడాదిలో ఏకాదశిలు 24 వచ్చినా ఉత్తరాయణం పుణ్యకాలం ముందువచ్చే ఏకాదశి రోజుకి మాత్రం పురాణాల్లో అత్యంత ప్రాముఖ్యత ఉంది. గురువారం, శుక్రవారాలలో వైకుంఠ ఏకాదశిలో ఆయా విష్ణురూపాలను దర్శించు కునేందుకు అందుకే భక్తులు పోటెత్తుతారు.శ్రీరంగం దేవాలయంలో వైకుంఠ ఉత్తర ద్వార దర్శనం పది రోజులున్నట్లే భద్రాచలంలో మోక్షారాముడు, వైకుంఠ రాముడు అని ఇతిహాసన ప్రకారం భగవత పురాణాల ప్రకారం ఆ పురాణ పురుషుడికి నిత్య సేవలు అందుతున్నాయని హిందూ ధర్మం చెప్తుంది. అనంతర కాలంలో తెలంగాణ , ఆంధ్ర, తమిళనాడు, కేరళ మరియు దక్షిణ భారతదేశం అంతా ఈరోజు కోసం భక్తులు ఎదురుచూస్తున్న రూపం ఏదైనా వసుదైక కుటుంబం కోసం పురాణ పురుషులు దైవం మొత్తం ఒకటే అంటూ చెప్పే రోజు ఏకాదశి. **11వ శతాబ్దంలోనే మొదలైంది..** వైకుంఠ ద్వార దర్శనం 11వ శతాబ్దంలోనే మొదలైంది. 'ఏడాదిలో 24 ఏకాదశిలు ఉన్నా ఉత్తరాయణ పుణ్యకాలం ముందు వచ్చే ఏకాదశి చాలా ప్రశస్తమైనదని భక్తులు నమ్ముతారు . దేవాలయంలో ఉత్తర ద్వారం దేశంలో మొదట శ్రీరంగం దేవాలయంలో మాత్రమే ఉత్తర ద్వారం ఉంది కాబట్టే అక్కడ ఉత్తర ద్వార దర్శనం ఉందని తదనంతరం ఆగమ శాస్త్రం ప్రకారం ప్రతి వైష్ణవ దేవాలయంలో ఉత్తరాభి ముఖంగా ద్వారాన్ని ఏర్పాటు చేశారని ఆ స్థితి భద్రాచలం రామా మందిరం, సింహాద్రి వరాహ నరసింహస్వామి, యాదాద్రి నృసింహస్వామి, అహోబిలం నవ నారసింహులు, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వర్ల సన్నిధి, కేరళలోని పద్మనాభ స్వామి, పూరిలోని జగన్నాథ స్వామి, బద్రీనాథ్ లోని బద్రీనాథ్ స్వామి ఆలయాలు ఉత్తరాభిముఖంగా ద్వారాలు ఏర్పడి వైకుంఠ ఏకాదశి, ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం రోజున ఆలయాల ప్రభలు వెలుగుతాయని, ఆరోజున ఆయా పరోక్షమూర్తులను దర్శించుకుంటే, ప్రత్యక్షంగా మోక్షం మార్గం ఏర్పడుతుందని హిందూ భక్తులు నమ్ముతారు.. అదే పరంపర నేటికీ సాగుతూనే ఉంది.

## తిరుపతి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల తొక్కిసలాటలో మృతిచెందిన భక్తులకు భారత్ సురక్ష సమితి ఘన నివాళులు



**జగిత్యాల, జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుపతిలోని వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల కేంద్రాల వద్ద జరిగిన తొక్కి సలాటలో పలువురు భక్తులు మరణించారు. అంతేకాకుండా పలువురు భక్తులు క్షతగాత్రులు అయ్యారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం కోసం తిరుపతిలో టోకెన్ కేంద్రాల వద్ద స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్ల జారీకి ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగి పలువురు భక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా గురువారం సాయంత్రం ఆరు గంటలకు భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో మృతులకు కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రాల వద్దకు వెళ్ళినప్పుడు భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో క్రమశిక్షణగా ఉండి స్వామివారిని దర్శించుకోవాలని, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో తొందరపాటు పనికిరాదని ఇలాంటి అపశృతులు దొర్లకుండా భక్తులు సైతం ఎవరికి వారు క్రమశిక్షణతో మెదలాలని అదేవిధంగా ఇలాంటి అపశృతులు పునరావృతం కాకుండా అధికారులు ఏర్పాట్లు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు , పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీనాథం , వేముల పోచామల్లు, నరేందులూ శ్రీనివాస్,చిట్ల గంగాధర్, రామచంద్రం, బండారి మల్లికార్జున్, గాధసు భూమయ్య, బండి సత్యనారాయన, తుణికి అంజన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తాకొండ భలన్నా, వేముల దేవరజం, వడ్లకొండ రాజేందర్, మహేష్, రాపర్తి రవి, విఠల్ , బొగా దెవన్న తదితరులు పాల్గొన్నారు.

## "ఆరోగ్య మహిళ" క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 09జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్న ఆరోగ్య మహిళ క్యాంపును సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తిమ్మాపూర్ మండలంలోని రేణిగుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ క్యాంపును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. క్యాంపు నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి రిజిస్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మహిళలతో మాట్లాడుతూ 45 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గ్రామంలోని ప్రతి మహిళకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు జరగాలని, ఆరు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఈ ఉచిత వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే కాకుండా గ్రామాల్లోనూ క్యాంపులు నిర్వహించి ఆరోగ్య మహిళా పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. వ్యాధి నిర్ధారణ అయిన వారిని గుర్తించి అవసరాన్ని బట్టి ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్లో ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఎంపీడీఓ విజయ్ కుమార్, కోఆర్డినేటర్ సనా, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

## జగిత్యాల సూర్య గ్లోబల్ స్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

● జీబ్రాక్రాసింగ్ భద్రత గూర్చి తెలిపిన రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

● ట్రాఫిక్ నిబంధనలు తెలిపిన ట్రాఫిక్ S.I . మల్లేష్ ● వాహనాలు నడిపేటప్పుడు తమ పేరెంట్స్ ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలు, నిభందనలు పాటించేలా చూడాలని విద్యార్థులకు సూచించిన DTO శ్రీనివాస్



**జగిత్యాల, జనవరి 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని లోని సూర్య గ్లోబల్ పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లడుతూ పిల్లలు తమ పెరెంట్స్ వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిభందనలు, నియమాలు పాటించేలా చూడాలని విద్యార్థులకు సూచించారు., స్కూల్ ఆవరణంలో విద్యార్థులకు అవగాహన కోసం జిబ్రాక్రాసింగ్ భద్రత, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు భద్రతా ప్రాంతీయ చిత్రాలు చిన్నారులు చాలా బాగా చిత్రీకరించి, అవగాహన కల్పించడం ఆనందదాయకమన్నారు. ట్రాఫిక్ S.I. మల్లేష్ మాట్లడుతూ హెల్మెట్ ధరించడం గురించి మరియు సీట్ బెల్ట్ పెట్టుకోవడం , మద్యం త్రాగి బండి నడపడం వలన జరిగే ప్రమాదాలను గురించి తెలుపుతూ, ట్రాఫిక్ నియామాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుతున్న వారిని అభినందించాలన్నారు. హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించాలన్నారు. వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రమాదాల్లో పెద్ద దిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందన్నారు. కాబట్టి వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని చెప్పారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ఈ విషయాలను ప్రతి వాహనదారులు గమనించాలని సూచించారు. హెల్మెట్ ధరించిన వాహనదారులకు పూలు అందించి అభినందించారు. పాఠశాల డ్రైవర్ లకు హెల్మెట్ లను బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో చిత్రాలను ప్రదర్శించిన చిన్నారులను మరియు అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని ఘనంగా పాఠశాలలో నిర్వహించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ గారిని ట్రాఫిక్ ఎస్.ఐ మరియు రవాణా శాఖ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ట్రాఫిక్ S.I . మల్లేష్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, డైరక్టర్స్ హరిచరణ్ రావు, మౌనికరావు, రజిత మరియు అసిస్టెంట్ మీటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు, ప్రమీల, అభిలాష్, రియాజ్, మరియుపాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వసతి గృహాల్లో శుభ్రత, నాణ్యత పాటించాలి

● నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 09జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో శుభ్రత పాటించాలని, నాణ్యమైన సరుకులు వినియోగించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహ సంక్షేమ అధికారులను ఆదేశించారు. ఎవరైనా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హాస్టల్ నిర్వహణపై వసతి గృహాల ప్రత్యేక అధికారులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, వార్డెన్లకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరుకుల సరఫరాదారు నుండి ఏ రోజుకు కావలసిన సరుకులను ఆ రోజు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నిలువ ఉండేలా ఎక్కువ సరుకులను సరఫరా చేస్తే నిబంధనల ప్రకారం చర్య తీసుకుంటామన్నారు. వంట పాత్రలను, వంట గదిని శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆర్వో వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. డైనింగ్ టేబుల్ శుభ్రంగా ఉండాలని, తాగునీటిని మిషన్ భగీరథ విభాగం వారితో పరీక్ష చేయించాలని ఆదేశించారు. అవసరానికి మించి కూరగాయలు పాలు వంటివి తీసుకోరాదని, ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని నిలువ చేయరాదని అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కామన్ డైట్ మెనూలో పేర్కొన్న విధంగానే అల్పాహారం, భోజనం అందజేయాలన్నారు. మెనూ అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వసతి గృహాలను ప్రత్యేక అధికారులు నిత్యం క్షేత్రస్థాయి సందర్శన చేయాలన్నారు. ఎంఈఓ లు కూడా హాస్టల్లో భోజనాల తయారు తీరును పరిశీలించాలన్నారు. నూతన కామన్ మెనూ అమలు కోసం ఇంకా ఏమైనా వంట పాత్రలు వంటివి కావాలంటే అందిస్తామని తెలిపారు. హాస్టల్లో ఏవైనా మరమ్మత్తులు ఉంటే పూర్తి చేయిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ పాల్గొన్నారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, 09జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నాలుగు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా సిద్దిపేటకు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం

**పులివెందుల 09జనవరి (పీసీడబ్ల్యూ న్యూస్):** స్వర్ణకారుడు గొగ్గి కొండన్న ఆరవ వర్ధంతి సందర్భంగా పులివెందుల పట్టణంలోని శ్రీ వీరనారాయణమ్మ అంధుల ఆశ్రమంలోని అంధులకు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు వృద్ధాశ్రమంలోని అంధుల సమక్షంలో స్వర్ణకారుడు గొగ్గి కొండన్న చిత్రపటానికి కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సతీమణి గొగ్గి నారాయణమ్మ, కుమారుడు రాము, కోడలు గంగాదేవి, మనవడు హర్ష వర్ధన్, మనువరాలు తనూజ లు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులకు అన్నదాన చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సందర్భంలో అన్నదాన కార్యక్రమాలు చేస్తూ పేదల ఆకలి తీర్చాలని అన్నారు.